# కోలాటం పాట - " కృష్ణమూర్తి - గొల్లభామ "

గొల్లవారి పదములకు కృష్ణమూర్తి
నీవు యేమి పనులకు వచ్చినావు కృష్ణమూర్తి

పాలుకొన వచ్చినానే గొల్లభామా
మంచి పాలుపోసి నన్నుబంపు గొల్లభామ

క్రొత్తకోడలనయ్యా కృష్ణమూర్తీ
మా అత్తగారి నడుగవయ్య కృష్ణమూర్తి

క్రొత్తకోడలయితేనేమె గొల్లభామా
నా రొక్కమిచ్చి పుచ్చుకొంటే గొల్లభామ

నీ రొక్కము నాకొద్దయ్య కృష్ణమూర్తీ
నీవు రొంపు సేయక పోవయ్య కృష్ణమూర్తి



మాగంటి వంశీ మోహన్ www.maganti.org maganti.org@gmail.com